ఆన్‌లైన్‌లో శ్రీవారి సేవలు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల
ప్రసిద్ధ క్షేత్రం ద్వారకాతిరుమల (చిన్న తిరుపతి) శ్రీ స్వామివారి సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి. ఆర్జిత బ్రహ్మోత్సవం, అష్టోత్తర శతనామార్చన, గరుడోత్సవం, గోపూజ, కుంకుమ పూజ, నిత్యార్జిత కల్యాణం ఇలా 18 రకాల స్వామి వారి సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకొచ్చామని ఆలయ ఇఒ వేండ్ర త్రినాథ్‌రావు తెలిపారు. ఈ సేవలు వెబ్‌సైట్ http://www.aptemples.ap.gov.in ద్వారా యాత్రికులు పొందొచ్చని ఆయన చెప్పారు.

గూ(గో)డు వినండయ్యా..!

సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసం జనం ఎదురుచూపులు
రెండు జిల్లాల్లో దాదాపు 13 వేల దరఖాస్తులు పెండింగ్
జిల్లా పరిషత్ సమావేశంలోనూ ప్రజాప్రతినిధులు గగ్గోలు
జగనన్న లేఅవుట్లలో ఇళ్లపైనే ప్రభుత్వం దృష్టి
తమ పరిస్థితి ఏమిటంటూ సొంత స్థలాల పేదలు నిర్వేదం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి
సొంత స్థలం ఉండి, అందులో సొంతిల్లు నిర్మించుకోవాలని చూస్తున్న వేలాది పేద కుటుంబాల ఆశలు అడియాసలుగానే మిగిలిపోతున్నాయి. ఇళ్ల నిర్మాణం కోసం జనం చేసుకున్న దరఖాస్తులను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. వైసిపి ప్రభుత్వం వచ్చాక రెండు జిల్లాల్లోనూ పెద్దఎత్తున ఇళ్ల స్థలాలిచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం చేయాలని ప్రభుత్వం లబ్ధిదారులపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తోంది. అత్యధిక లేఅవుట్లలో మెరక పనులు పూర్తికాకపోవడం, తాగునీరు, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పన పూర్తికాకపోవడం, స్థలాలు ఊరికి దూరంగా ఉండటంతో ఇల్లు కట్టుకునేందుకు లబ్ధిదారులు ముందుకు రాని పరిస్థితి నెలకొంది. అదే క్రమంలో సొంత స్థలం ఉన్న వారు ఇల్లు కట్టుకోవాలని చూస్తున్న పేద కుటుంబాలు రెండు జిల్లాల్లోనూ 13 వేల వరకూ ఉన్నాయి. ఏలూరులో ఎనిమిది వేలు, పశ్చిమలో ఐదు వేల దరఖాస్తులు ఇళ్ల నిర్మాణం కోసం వచ్చినట్లు తెలుస్తోంది. వీరంతా ప్రభుత్వం కొంత సాయం అందిస్తే ఇల్లు కట్టుకోవాలని చూస్తున్నారు. ప్రభుత్వం మాత్రం వీరి గురించి పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం వచ్చిన తొలినాళ్లలో సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి కొంత అవకాశం కల్పించినా కొంతకాలంగా ఆ ప్రక్రియ పూర్తిగా నిలిపివేసింది. ఆన్‌లైన్ పూర్తయ్యి ఏళ్లు గడుస్తున్నా ఇళ్ల నిర్మాణంపై ప్రభుత్వం నుంచి ఎటువంటి ఉలుకుపలుకూ లేకుండాపోయింది. దీంతో దరఖాస్తుదారులకు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ఇళ్ల నిర్మాణం చేసుకునే అర్హులైన పేదలకు ప్రభుత్వం రూ.లక్షా 80 వేలు సాయం అందిస్తోంది. ప్రభుత్వ సాయం అందితే మిగిలిన సొమ్ము అప్పు చేసైనా ఇంటి నిర్మాణం చేసుకోవాలని దరఖాస్తుదారులంతా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నుంచి మాత్రం సరైన స్పందన లేకుండాపోయింది. ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలోనూ స్థానిక ప్రజాప్రతినిధులు ఇదే విషయమై ప్రశ్నించిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వానికి డిపిఆర్‌లు పంపించమని చెప్పిందని, త్వరలో ఇళ్ల నిర్మాణాలకు అవకాశం ఉంటుందని అధికారులు సమాధానం చెప్పినప్పటికీ ప్రజాప్రతినిధులు సంతృప్తి చెందిన పరిస్థితి లేదు. ఎందుకంటే గత కొంతకాలంగా ఇదేవిధంగా చెబుతుండటంతో ఏఒక్కరికీ నమ్మకం కలగడం లేదు.

దరిచేరుతాయెప్పుడు ఇన్ని ఇబ్బందులే..
ప్రస్తుత ప్రభుత్వానికి మరో ఏడాది మాత్రమే పాలనా అవకాశం ఉంది. మరో ఆరు నెలలకు ఎన్నికల కోలాహలం మొదలవుతుంది. వెంటనే సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేసుకునేవారికి అవకాశమిస్తే ఎన్నికల సమయానికి పూర్తవుతాయి. అలాకాకుండా ఎన్నికల ముందు అనుమతిస్తే బిల్లులు వచ్చే పరిస్థితి ఉండదని ఇల్లు నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. అందుకు కారణం కూడా లేకపోలేదు. గడిచిన టిడిపి పాలనలో ఆఖరి ఏడాదిలో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇప్పటికీ బిల్లులు రాని పరిస్థితి ఉంది. అప్పట్లో ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించకుండా వైసిపి ప్రభుత్వం పక్కన పెట్టేసింది. దీంతో ఎంతోమంది లబ్ధిదారులు అప్పులపాలై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ విధంగా జరగకూడదంటే ప్రభుత్వం త్వరితగతిన అనుమతిస్తే సొంతింటి కల నెరవేర్చుకుంటామని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణంపై దృష్టి సారించాలని అంతా కోరుతున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నందున వెంటనే అనుమతివ్వాలని అంతా ఎదురుచూస్తున్నారు. మొదటి ఫేజ్‌లో సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు ఇప్పటి వరకూ ప్రభుత్వం నుంచి సాయం అందలేదని ఇటీవల జిల్లా పరిషత్ సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు లేవనెత్తారు. వెంటనే ఆ సొమ్ము విడుదల చేయాలని ఇళ్లనిర్మాణదారులు కోరుతున్నారు.

మాట్లాడుతున్న ఉద్యోగ నేత

కలెక్టరేట్ వద్ద కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు
కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని, ఔట్‌సోర్సింగ్‌ఉద్యోగుల వేతనాలు పెంచాలని, ప్రభుత్వ పథకాల రాయితీలు పునరుద్ధరించాలని, జిఒ నెం.25ను ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ వర్తింపజేయాలని, బదిలీల సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు స్థానిక కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఎపిజెఎసి అమరావతి పిలుపు మేరకు చేపట్టిన ధర్నానుద్దేశించి జిల్లా ఛైర్మన్ కె.రమేష్‌కుమార్ మాట్లాడుతూ వార్షిక ఇంక్రిమెంటు ఇవ్వాలని,. సీనియార్టీ ప్రాతిపదికన వేతనాలు ఇవ్వాలని, రెగ్యులర్ ఉద్యోగ నియామకాలలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజీ ఇవ్వాలని అన్నారు. రిటైర్‌మెంట్ తర్వాత ఉద్యోగ విరమణ భృతి రూ.15 లక్షలు ఇవ్వాలని, సమస్యలపై రాష్ట్రస్థాయిలో గ్రీవెన్స్ నిర్వహించాలని, 'సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి' అని, ఇహెచ్‌ఎస్ ద్వారా ఉచిత వైద్యం కల్పించాలని, సాధారణ, మెడికల్ లీవుల సౌకర్యం కల్పించాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎపిజెఎసి అమరావతి జనరల్ సెక్రటరీ బి.రాంబాబు, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎ.ప్రమోద్‌కుమార్, ఎపి ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్, జెఎసి రాష్ట్ర నేతలు హరినాద్, ఎఐటియుసి నేత బండి వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, జెఎసి నేతలు నెరుసు రామారావు, శ్రీధర్‌రాజు, వీరబాబు, సిహెచ్.వర్మ, జ్యోతి, కమల్, సాయినాధ్ మాట్లాడారు.



జీడిమామిడిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి — preceded by:

మాట్లాడుతున్న సురేష్

జీడిమామిడిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం
జీడి మామిడి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని ఎఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.సురేష్, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.రామ్మోహన్ డిమాండ్ చేశారు. మండలంలోని గురుగుమిల్లిలో జీడిమామిడి రైతుల జనరల్ బాడీ సమావేశం అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కారం రాఘవ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.సురేష్, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.రామ్మోహన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయరంగాన్ని, రైతులను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ఏజెన్సీలో ఆదివాసీ గిరిజన రైతులు జీడి మామిడి పంట ఉత్పత్తి చేస్తున్నారని, ఈ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ప్రయివేటు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ధరలు తగ్గించి రైతులను మోసం చేస్తున్నారన్నారు. ప్రయివేటు వ్యాపారుల మోసాల నుండి రైతులను ప్రభుత్వం కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ డివిజన్ సహాయ కార్యదర్శి తగరం బాబూరావు, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు, బి.వినోద్, పివైఎల్ డివిజన్ అధ్యక్షులు కె.పోతురెడ్డి మాట్లాడారు.


ఆందోళన చేస్తున్న రైతులు, నాయకులు

మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి - ముసునూరు
రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని టిడిపి తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దే రఘుబాబు రైతులతో కలిసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని గుళ్లపూడి శివారు గుడిపాడులో మొక్కజొన్న రైతులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ రూ.1960 ఉండగా, ప్రభుత్వం మాత్రం కొనుగోలు చేయడం లేదన్నారు. దళారులు మాత్రం రూ.1700కు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, తూకంలో కూడా పలురకాల మోసాలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక్కో రైతుకు ఎకరాకు సుమారు రూ.800 నుండి రూ.వెయ్యి వరకూ నష్టపోతున్నారన్నారు. గత ప్రభుత్వం మాదిరి సొసైటీల ద్వారా కొనుగోలు చేయాలని కోరారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి నేతలు

గ్రామాల అభివృద్ధిలో వైసిపి విఫలం : టిడిపి

ప్రజాశక్తి - కైకలూరు
గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో వైసిపి ఘోరంగా విఫలమైందని టిడిపి నాయకులు ఆరోపించారు. మంగళవారం కెనాల్ రోడ్డు, పెద్ద మసీదు ఎదురు వీధిలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు పి.త్రినాథరాజు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీల ద్వారా రహదారులు, వీధిలైట్లు వేయడం గానీ, ఇతర అభివృద్ధి ఏమీ జరగలేదన్నారు. కైకలూరులో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మొహ్మద్ జానీ, వాణిజ్య విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు బొమ్మనబోయిన విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి లక్ష్మీరాణి, ఎఎంసి మాజీ ఛైర్మన్ తాడినాడ బాబు, మండల ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు

జిల్లా ఎస్‌పి డి.మేరీ ప్రశాంతి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి
శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతి తెలిపారు. మంగళవారం ఏజెన్సీలోని పలు పోలీస్ స్టేషన్ల పరిశీలనలో భాగంగా జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో గంజాయి, మద్యం, గుట్కా రవాణాపై నిరంతరం నిఘా ఉంచి అప్రమత్తంగా వ్యవహరించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో పోలవరం డిఎస్‌పి లతాకుమారి, సిఐ బి.వెంకటేశ్వరరావు, ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్‌పి మేరీ ప్రశాంతి

బుట్టాయగూడెం: స్థానిక పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్‌పి డి.మేరీ ప్రశాంతి మంగళవారం సందర్శించారు. ఆమె ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించాక బుట్టాయగూడెం తొలిసారి వచ్చారు. బుట్టాయగూడెం స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి, సిఐతోపాటు ఎస్ఐ జయబాబు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలవరం: జిల్లా ఎస్‌పి మేరీ ప్రశాంతి మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో నాటుసారా తయారీ, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. కార్యక్రమంలో సిఐ విజయ్‌బాబు, ఎస్ఐ పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంతృప్తి అత్యంత ప్రధానం

రబీ ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించాలి - కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు
జిల్లాలో రైతుభరోసా కేంద్రాల ద్వారా రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియపై నిర్వహించిన సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒలు కె.పెంచలకిషోర్, ఝాన్సీరాణి, వ్యవసాయ శాఖ జెడి రామకృష్ణ, డిఆర్‌డిఎ పీడీ విజయరాజు, డ్వామా పీడీ రాము, సివిల్ సప్లయీస్ డిఎం మంజుభార్గవి, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నేత ఆళ్ల సతీష్, డిటిసి సిరి పాల్గొన్నారు. సమావేశంలో మండలాలవారీ రైతుభరోసా కేంద్రాల ద్వారా జరుగుతున్న ధాన్యం సేకరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందీ కలగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా గన్ని బ్యాగ్స్ విషయంలో నాణ్యత లోపించకుండా ఉండాలని, లారీలను సకాలంలో మిల్లులకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టిపరిస్థితులోను వాహనాలను ఆపకుండా ప్రణాళికాప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, ఒకవేళ క్షేత్రస్థాయిలో సాధ్యం కాకుంటే వెంటనే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతు నుంచి ధాన్యం కొనుగోలులో ఎక్కడ జాప్యం లేకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

ప్రజాశక్తి - చింతలపూడి
పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అన్నారు. చింతలపూడిలో పలు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఎస్‌టి హాస్టల్ వెనుకున్న కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇక్కడ రోడ్డు, వీధిలైట్లు, తాగునీటి సమస్యలు సత్వరం పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం బోయగూడెం వద్ద అక్రమ లే-అవుట్‌ను పరిశీలించారు. అనధికార లే అవుట్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలోని ఆక్రమణలు తొలగించాలని సంబంధిత వ్యక్తులకు సూచించారు. పాతబస్టాండ్ వద్ద పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ కమిషనర్ రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

జూన్ ఆఖరుకు నాడు-నేడు-2 పనులు పూర్తికావాలి

పనుల పురోగతిపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - పెదపాడు
నాడు-నేడు రెండో దశ పనులను వేగవంతం చేసి జూన్ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం వట్లూరు గ్రామంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాలలో చేపట్టిన నాడు-నేడు అదనపు తరగతి గదుల పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదుల నిర్మాణపు పనులు, బాలికల మరుగుదొడ్లు పరిశీలించారు. అనంతరం నాడు-నేడు పనుల కింద మంజూరు చేసిన నిధుల్లో ఇప్పటి వరకూ ఖర్చుపెట్టిన సొమ్ము వివరాలను ఇంజినీరింగ్ అధికారి ప్రసాద్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జూన్ మాసాంతరానికల్లా పూర్తిచేసి వచ్చే విద్యా సంవత్సరానికి సిద్ధం చేయాలన్నారు. పనుల నాణ్యతను పరిశీలించారు. క్రీడా మైదానాన్ని లెవిల్ చేయించి విద్యార్థులు కోకో, వాలీబాల్ క్రీడలకు ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే పాఠశాలలో ఉన్న తాగునీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై కలెక్టర్ సంతృప్తి వెల్లబుచ్చారు.
అనంతరం వట్లూరులోని రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న ధాన్యం శాంపిల్స్‌లోని తేమ శాతాన్ని కలెక్టర్ సమక్షంలో నిర్ధారించారు. ధాన్యం సేకరణ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న సిబ్బంది గన్నీ బ్యాగులు, రవాణా, ఆన్ లైన్ విధానం, హమాలీలు తదితర అంశాలపై సివిల్ సప్లయాస్ అధికారులను, రైతు భరోసా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.
వట్లూరు-భోగాపురానికి చెందిన పెదచెరువును కలెక్టర్ పరిశీలించారు. ఈ చెరువు ఆక్రమణలకు గురవుతుందని వీటిలో చేపలు పెంచడంతోపాటు నీటిని కూడా తోడుకొపోతున్నారని గ్రామ పెద్దలు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతరం కలెక్టర్ చెరువు వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వట్లూరు గ్రామం నుంచి పక్క గ్రామానికి వెళ్లే మధ్యలో రైల్వే ట్రాక్ ఉండడం వల్ల గేదెలు, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని గ్రామ పెద్దలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆర్‌అండ్‌బి అధికారులతో సమాలోచన చేస్తానన్నారు. వట్లూరు-ఏలూరు రహదారికి ఆనుకుని ఉన్న హౌసింగ్ బోర్డ్ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. హౌసింగ్ బోర్డ్ వెనుక ఉన్న ప్రయివేటు స్థలం కలిగినవారు హౌసింగ్ బోర్డు స్థలం నుంచి రహదారి కల్పించమని కలెక్టర్‌ను కోరారు. దీంతో ఆయన స్థలాన్ని పరిశీలించారు.

మాట్లాడుతున్న పి.రోజా

అంగన్వాడీలకు రూ.26 వేలు వేతనమివ్వాలి

ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా మహాసభలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.రోజా

ప్రజాశక్తి - ఏలూరు
పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు అనుగుణంగా అంగన్వాడీల వేతనాలు తక్షణమే పెంచాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.రోజా డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో యూనియన్ 8వ జిల్లా మహాసభ జరిగింది. సభకు ఎమ్‌డి.హసీనాబేగం, పి.సుజాత, రాజేశ్వరి అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పి.రోజా మాట్లాడుతూ పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా అంగన్వాడీల వేతనాలు తక్షణమే పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ కనబరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలపై పర్యవేక్షణ పేరుతో వేధింపులకు పాల్పడటం అన్యాయమన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పేరుతో అంగన్వాడీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెనూ ఛార్జీలకు సరిపడా ఇవ్వకుండా అంగన్వాడీలపై భారం మోపుతున్నారని విమర్శించారు. గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు రోజురోజుకీ తగ్గిస్తుందన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీలకు బిల్లుల బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లకు గ్రాట్యూటీ ఇవ్వాలని, ఐదు లక్షల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. చివరి వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని కోరారు. ఈ మహాసభలో యూనియన్ జిల్లా కార్యదర్శి పి.భారతి గత మూడేళ్ల కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. సభలో కె.విజయలక్ష్మి, పి.హైమావతి, పిఎల్ఎస్.కుమారి, బిజెఎన్.కుమారి, విమల, సరోజిని, మాణిక్యం, ఆదిలక్ష్మి, రాజకుమారి, భవాని, స్వప్న, రజనీ పాల్గొని మాట్లాడారు.

29,180 మందికి జగనన్న వసతి దీవెన లబ్ధి

నేడు తల్లుల ఖాతాల్లో నగదు జమ

ప్రజాశక్తి - ఏలూరు
జిల్లాలో డిగ్రీ నుంచి పీజీ వరకూ, ఇంజనీరింగ్, మెడికల్ ఇతర కోర్సులు చదువుతున్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఇబిసి, మైనార్టీ విద్యార్థులకు 2022-23 విద్యా సంవత్సరానికి మొదటి విడత జగనన్న వసతి దీవెన నిధులకు సంబంధించి 32,316 మంది విద్యార్థులకు చెందిన 29,180 మంది తల్లుల బ్యాంక్ ఖాతాలకు రూ.30.96 కోట్ల నిధులు విడుదలయ్యాయని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. రాష్ట్రంలో డిగ్రీ నుంచి పీజీ వరకూ, ఇంజినీరింగ్, మెడికల్ ఇతర కోర్సులు చదువుతున్న విద్యార్థులకు జగనన్న వసతి దీవెన నిధులను సిఎం జగన్ ఈ నెల 26న అనంతపురం జిల్లాలో విడుదల చేయనున్నారు.

జిల్లాలో 32,316 మంది విద్యార్థులకు లబ్ధి
ఏలూరు జిల్లాలో 7,677 ఎస్‌సి విద్యార్థులకు, 1,016 మంది ఎస్‌టి విద్యార్థులకు, 14,939 మంది బిసిలకు, 3,004 మంది ఇబిసిలకు, 864 మంది ముస్లిం మైనారిటీ విద్యార్థులకు, 4,427 మంది కాపు విద్యార్థులకు, 389 మంది క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులకు లబ్ధిచేకూరుతుందని తెలిపారు. ఏలూరు నియోజకవర్గంలో 2,840 మందికి రూ.2.76 కోట్లు, చింతలపూడి నియోజకవర్గంలో 5,087 మందికి రూ.4.93కోట్లు, దెందులూరులో 5,607 మందికి రూ.5.38 కోట్లు, కైకలూరులో 4,162 మందికి రూ.3.94 కోట్లు, నూజివీడులో 5,572 మందికి రూ.5.27 కోట్లు, పోలవరంలో 3,874 మందికి రూ.3.74 కోట్లు, ఉంగుటూరు నియోజకవర్గంలో 4,083 మందికి రూ.3.88 కోట్లు, గోపాలపురం నియోజక వర్గంలోనీ ద్వారకతిరుమల మండలంలో 1,091 మంది విద్యార్థులకు రూ.1.05 కోట్లు జమకానున్నాయి.

ఫొటో యాప్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - దెందులూరు
ఉపాధి హామీ చట్టంలో కూలీలకు ఇబ్బంది కలిగిస్తున్న ఫొటో యాప్‌ను కేంద్ర ప్రభుత్వం రద్దుచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం పోతునూరులో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి రూ.30 వేల కోట్ల బడ్జెట్ కోత విధించిందన్నారు. కూలీలు పనిచేసే చోట సౌకర్యాలు కల్పించకుండా గతంలో ఉన్న బెనిఫిట్స్ ఎత్తివేయడం అన్యాయమన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన నేషనల్ మొబైల్ మోనటరింగ్ ఫొటో సిస్టం ద్వారా కూలీలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. చాలా చోట్ల సిగ్నల్స్ సమస్య వల్ల ఫొటో యాడ్ కాకుంటే ఆ రోజు కూలి నష్టపోయే అవకాశం ఉందన్నారు. సమ్మర్ అలవెన్స్, రవాణా ఛార్జీలు, టెంట్ సౌకర్యం, మెడికల్ కిట్లు ఎత్తివేయడం వలన కూలీలకు నష్టం కలుగుతుందని మండిపడ్డారు. వాటిని పునరుద్ధరించాలని, ఫొటోయాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న రామకృష్ణ

మేడే వేడుకలు ఘనంగా నిర్వహించాలి

ప్రజాశక్తి – నిడమర్రు

వచ్చేనెల ఒకటో తేదీన మేడే వేడుకలను ఘనంగా నిర్వహించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారపల్లి రమణరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు భువనపల్లిలో సిఐటియు నాయకులు, భవన నిర్మాణ కార్మికులు మే డే వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణరావు మాట్లాడుతూ వందేళ్ల క్రితం ఎనిమిది గంటల పని హక్కును సాధించుకున్న రోజు మేడే అని గుర్తించేశారు. ఆనాడు కార్మికవర్గం పోరాటంలో అసువులు బాసిన నాయకులను, కార్మికులను స్మరిస్తూ వారి స్ఫూర్తితో కార్మిక చట్టాల అమలు కోసం కార్మికులు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోకా సూరిబాబు, గవర సత్యనారాయణ, కోసూరి ఏసు, వలపు రమణ, గోక శ్రీను, వెంకట్, లక్ష్మి, నరసమ్మ పాల్గొన్నారు.

ఎపిఆర్‌జెసి దరఖాస్తు గడువు పెంపు

ప్రజాశక్తి – ముసునూరు

ఎపిఆర్‌జెసి ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 28వ తేదీ వరకూ పెంచినట్లు ముసునూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ యార్లగడ్డ శ్రీదేవి అన్నారు. ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ గురుకుల విద్యాలయాల్లో ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది తరగతుల చదువు కోసం దరఖాస్తు చేసుకునేందుకుగాను, ఇంటర్, డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

టిడిపి ఆధ్వర్యాన చలివేంద్రాలు

ప్రజాశక్తి – జంగారెడ్డిగూడెం

టిడిపి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చలివేంద్రాలను మంగళవారం ఏర్పాటు చేశారు. పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు శతజయంత్యుత్సవాల సందర్భంగా పట్టణంలో అశ్వారావుపేట రోడ్డు, స్థానిక హైస్కూల్ దగ్గర, బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద, పాత బస్టాండ్ సెంటర్ వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. టిడిపి పట్టణ సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు ఆర్థిక సహాయంతో వీటిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండవ లక్ష్మణరావు మాట్లాడుతూ వేసవిలో ప్రజలు చలివేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. ఆనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు, కరుటూరి రమాదేవి, టిడిపి ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి కుమర్తి రామారావు, చిట్టిబోయిన రామలింగేశ్వరావు, పగడం సౌభాగ్యవతి, చెరుకూరి శ్రీధర్, మద్దిపాటి నాగేశ్వరావు, చిట్రోజు తాతాజీ, కంపా రాజేంద్ర, బూరుగుపల్లి రవీంద్ర, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి – కుక్కునూరు

ఐక్య పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య అన్నారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో సుందరయ్య భవనం ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన మండల స్థాయి శిక్షణ తరగతులను మండల అధ్యక్షులు కుంజా నాగలక్ష్మి జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను పోరాటాలతో తిప్పికొట్టాలన్నారు. నేడు కార్మికులపై పెద్దఎత్తున దాడిచేస్తున్నారని, కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటూ వేతనాలు అడిగితే అరెస్టులు చేస్తూ తీవ్రమైన నిర్బంధాలకు గురిచేస్తున్నారన్నారు. సిఐటియు మండల కార్యదర్శి యర్రం సాయికిరణ్ మాట్లాడుతూ కార్మికుల్లో రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు రెండురోజుల పాటు తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ తరగతులకు సిఐటియు జిల్లా కార్యదర్శి మేడియం నాగమణి, నాయకులు బి.సుజాత, ఎం.రవికుమార్, ఎం.ఆర్.రమణ, బి.సురేష్, పి.వెంకన్నబాబు, పి.వెంకటేశ్వర్లు, కారం రాజేశ్వరి, షేక్ వలిపాషా, శివ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

ప్రజాశక్తి – మండవల్లి

వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని ఇఒపిఆర్‌డి ఆనంద్‌బాబు కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మంగళవారం కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా పూర్తిస్థాయిలో తాగునీటి చెరువులను నింపుకోవాలన్నారు. రోడ్లపై చెత్త లేకుండా చూడాలని, ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా పారిశుధ్య కార్యక్రమం నిర్వహించి గ్రామాలను శుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రాధిక, దయామణి, రత్నకుమారి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

జీలుగుమిల్లి: మండలంలోని బర్రింకలపాడు గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో 2023–24 విద్యాసంవత్సరంలో ఐదో తరగతిలో ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ బి.పెద్దిరాజు తెలిపారు. ఆరో తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు ఆయా తరగతుల్లో మొత్తంగా 18 సీట్లు ఖాళీగా ఉన్నాయని వాటి అడ్మిషన్లకు పాఠశాల ప్రిన్సిపల్ పెద్దిరాజును సంప్రదించి ఆయా ఖాళీలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఈ నెల 30వ తేదీ వరకు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పూర్తివివరాలకు 9490957251 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

క్షతగాత్రుడు మృతి

న్యాయం చేయాలంటూ మృతదేహంతో ఆందోళన

చాట్రాయి: ఈనెల 19వ తేదీన చిత్తపూరు శివారులో అమూల్ పాల వ్యాన్ ఢీకొని తీవ్రంగా గాయపడి గుంటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జనార్దనవరం గ్రామానికి చెందిన ధారా నైనుబాబు(58) పరిస్థితి విషమించి మంగళవారం మృతిచెందాడు. ద్విచక్ర వాహనంపై కూరగాయలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న నైనుబాబు వ్యాన్ ఢీకొని మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులు ఆధారం కోల్పోయి రోదిస్తున్నారు.

న్యాయం చేయాలంటూ ఆందోళన

తమకు న్యాయం చేయాలంటూ మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మృతదేహంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకుని ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ కె.ప్రతాపరెడ్డి ఆందోళనకారులతో చర్చించారు. అనంతరం నూజివీడు సిఐ అంకబాబు ఘటనా స్థలానికి చేరుకుని పాల వ్యాన్ యాజమాన్యంతో మాట్లాడి మృతుని కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

అధికలోడు గడ్డి ట్రాక్టర్ డ్రైవర్లకు జరిమానా

ప్రజాశక్తి వార్తకు స్పందన

ముదినేపల్లి: అధిక లోడుతో వెళ్తున్న వరి గడ్డి ట్రాక్టర్ డ్రైవర్లకు మంగళవారం పోలీసులు జరిమానాలు విధించారు. వరిగడ్డి, ఊకలోడు వాహనాలతో ట్రాఫిక్ కష్టాలు శీర్షికతో సోమవారం ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి ఎస్ఐ షణ్ముఖసాయి స్పందించారు. మంగళవారం తన సిబ్బందితో ముదినేపల్లి సెంటర్‌లో నిఘావేసి వేళపాళా లేకుండా నిబంధనలకు విరుద్ధంగా, అధిక లోడుతో రోడ్లపై ప్రయాణం సాగిస్తున్న ట్రాక్టర్లకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వరిగడ్డి, ఊకలోడు వాహనాలు రాత్రి 10 గంటలు తర్వాత, ఉదయం ఆరు గంటల లోపు మాత్రమే రోడ్లపై ప్రయాణించాలన్నారు.

నేరాలు – ఘోరాలు

రేషన్ బియ్యం పట్టివేత

పోలవరం: తెలంగాణ రాష్ట్రం ఖమ్మం, అశ్వరావుపేట, జిల్లాలోని జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి ప్రాంతాల్లో రేషన్ వినియోగదారుల వద్ద బియ్యం కొనుగోలు చేసి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలవరం ఎస్ఐ పవన్‌కుమార్ మంగళవారం అరెస్టు చేశారు. జీలుగుమిల్లికి చెందిన వినుకొండ కృష్ణంరాజు, దేగల సతీష్ కలిసి బియ్యం తరలిస్తుండగా పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. అతని వద్ద నుంచి లక్షా 14 వేల రూపాయల విలువ గల 5700 కిలోల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, సిబ్బంది రామారావు, పట్టిసీమ విఆర్ఒ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

భర్త కనిపించడం లేదని భార్య ఫిర్యాదు

ముసునూరు: తన భర్త కనిపించడం లేదని భార్య పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేసింది. ఎస్ఐ ఎం.కుటుంబరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని లోపూడి హరిజనవాడకు చెందిన డొక్కా ఆదిబాబు వారం రోజులు నుండి కనిపించకుండా పోయాడు. బంధువుల ఇళ్ల వద్ద, చుట్టుపక్కల గ్రామాల్లో అతని కోసం గాలించారు. ఆచూకీ లభించకపోవడంతో భార్య మేరి ముసునూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్ఐ కేసు నమోదు చేసి ఆదిబాబు కోసం గాలిస్తున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

నిధుల కేటాయింపుపై కౌన్సిలర్ల అసంతృప్తి

డీసెంట్ ఇచ్చిన టిడిపి, జనసేన కౌన్సిలర్లు

వాడీవేడిగా జంగారెడ్డిగూడెం పాలకవర్గ సమావేశం

ఆందోళన చేస్తున్న టిడిపి కౌన్సిలర్లు

ప్రజాశక్తి – జంగారెడ్డిగూడెం

అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపులో పక్షపాత వైఖరి సరికాదని టిడిపి, జనసేన కౌన్సిలర్లు ఆరోపించారు. మంగళవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ అధ్యక్షతన కమిషనర్ పి.భవానిప్రసాద్ ఆధ్వర్యంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తూ 30 అంశాలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా టిడిపి కౌన్సిలర్లు నంబూరి రామచంద్రరాజు, కరుటూరి రమాదేవి, జనసేన కౌన్సిలర్ వలవల తాతాజీ నిధుల కేటాయింపులో తమపై పక్షపాతవైఖరి కనబరిచారని ఆరోపించారు. షాడో సమావేశంలో తమకు చెందిన వార్డుల్లో పలు ప్రజా సమస్యలపై నిధులు కేటాయించాలని ప్రతిపాదనలు అందించినప్పటికీ ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లపై వివక్ష కనబరిచి ఏజెండా రూపొందించారని ధ్వజమెత్తారు. తమ వార్డులకు కూడా నిధులు కేటాయిస్తూ టేబుల్ ఎజెండా సిద్ధం చేయాలని, లేకుంటే ఎజెండా మొత్తాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఛైర్‌పర్సన్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. అయినప్పటికీ తమగోడు వినకుండా సమావేశం ముందుకు సాగించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సమావేశంలో నిలబడి నిరసన తెలిపారు. పాలకవర్గ సమావేశంలో ఛైర్‌పర్సన్ ఉండగా వైస్‌ఛైర్మన్ అవసరం లేదని నంబూరి రామచంద్రరాజు అన్నారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాదనతలెత్తింది. మధ్యలో మరో కౌన్సిలర్ పిపిఎన్.చంద్రరావు మాట్లాడుతూ పట్టణంలో నిధుల కేటాయింపుపై వివక్ష లేదని తెలిపారు. పట్టణ అభివృద్ధి, ప్రజల అవసరాలను గుర్తించి ప్రధాన రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించామని స్పష్టం చేశారు. దీనిపై ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు అపోహలకు గురికావొద్దని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య వాదన కొనసాగింది. 15వ వార్డు కౌన్సిలర్ తాటికుంట్ల వెంకటలక్ష్మి తన వార్డు ప్రజలు తాగునీటి సమస్యతో అల్లాడుతుంటే పట్టించుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పి.భవానిప్రసాద్, సిబ్బంది, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి – ఆగిరిపల్లి

మహిళా పోలీసులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని నూజివీడు రూరల్ సిఐ ఆర్.అంకబాబు సూచించారు. మంగళవారం ఆయన ఆగిరిపల్లి ఎస్ఐ ఎన్.చంటిబాబుతో కలిసి మండలంలోని మహిళా పోలీసులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

మండవల్లి : గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య నిర్వహణలో పారిశుధ్య కార్మికుల కృషి ఎంతో ఉందని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు ఎల్ఎస్ భాస్కర్‌రావు స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరోగ్యవంతమైన పంచాయతీగా మండవల్లి పంచాయతీకి అవార్డు దక్కినందున కార్మికులను అభినందించారు. అనంతరం పారిశుధ్య కార్మికులు బంగారు రాజు, గుంటి రోశయ్య, మేరీ, పూసల లక్ష్మణ్, నక్షత్రం, పొనుగుమాటి సుబ్బయ్య, మెడమల ఫణీంద్ర కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తోట శ్రీనివాసరావు, వార్డ్ సభ్యులు గుడివాడ మురళీ, మెండ సురేష్‌బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నిర్మూలనతోనే మలేరియా నియంత్రణ

జిల్లావ్యాప్తంగా మలేరియా నివారణ దినోత్సవం

ప్రజాశక్తి – టి.నరసాపురం

దోమ తెరలు వినియోగించడం ద్వారా మలేరియాను నియంత్రించొచ్చని బొర్రంపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ షేక్ ఇమాంబి తెలిపారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వైద్యాధికారి ఆధ్వర్యంలో సిబ్బంది మండలంలోని బొర్రంపాలెంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎమ్‌డి శుభాన్ బెగ్, సిహెచ్.కృష్ణవేణి, ఎంఎల్‌హెచ్‌పిలు, హెల్త్ అసిస్టెంట్లు జి.లక్ష్మణరావు, శివప్రసాద్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి – ముసునూరు

స్థానిక పిహెచ్‌సి వద్ద వైద్యులు ఎం.కిరణ్‌కుమార్, డాక్టర్ కరీముల్లా ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం నిర్వహించారు. ఆనంతరం ఎంపిడిఒ జి.రాణి, తహశీల్దార్ దాసరి సుధ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

చింతలపూడి : పరిసరాల పరిశుభ్రతతో మలేరియా దరిచేరదని ఆరోగ్య విస్తరణాధికారి ఎస్‌కె.అబ్రార్‌హుస్సేన్ తెలిపారు. మంగళవారం ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా ప్రగడవరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి.భరత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి మురళీ, ఆరోగ్య కార్యకర్తలు కందుకూరి శ్రీనివాసరావు, నర్మద, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

చాట్రాయి: ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా చాట్రాయి పిహెచ్‌సి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు, హెల్త్ సూపర్‌వైజర్లు మానవహారంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రమణ, వైద్యాధికారి లీనా బెంజిమెన్, ఎంపిడిఒ ఎన్.మురళీమోహన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీలుగుమిల్లి: అంతర్జాతీయ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక పిహెచ్‌సి ఆధ్వర్యంలో జీలుగుమిల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కె.గాయత్రి మాట్లాడారు. తహశీల్దార్ జి.ఎలీషా, ఎంపిడిఒ మంగతాయారు అధ్వర్యంలో ర్యాలీని జీలుగుమిల్లి గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులతో కలిసి ఆసుపత్రి సిబ్బంది ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగమణి, నాగరత్నం, నాగలక్ష్మి, విజయ్, హెల్త్ అసిస్టెంట్స్ ప్రసాద్, రవీంద్ర, ఎఎన్ఎంలు పద్మ, సుజాత, సీత, వెంకటలక్ష్మి, రమాదేవి, ప్రియాంక, కేశవ, పాల్గొన్నారు.

దెందులూరు: మలేరియా నివారణకు ప్రతిఒకరూ కృషి చేయాలని గోపన్నపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె.రోజాలలిత కోరారు. మంగళవారం గోపన్నపాలెంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ప్రధాన సెంటర్ వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించి, అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కోట నాగమల్లేశ్వరి, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి : ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి జాస్తి జగన్మోహనరావు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.ఉదయభాస్కర్‌రావు, ఎంపిడిఒ కె.వాణి, ఎంఇఒ పి.రత్నకుమార్, సిహెచ్‌ఒ జె.లక్ష్మయ్య, సగ్గూరు, ఈదర పిహెచ్‌సి వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలవరం : మండలంలోని వింజరంలో ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా పిహెచ్‌సి సబ్ యూనిట్ ఆఫీసర్ బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాస్‌బాబు, వింజరం గ్రామపంచాయతీ సర్పంచి కె.వెంకటలక్ష్మి, ఇఒపిఆర్‌డి నిఖిల్ మధు శరణ్, పిహెచ్‌సి వైద్యులు మురళీధర్, ఎంపిహెచ్‌ఇఒ జి.సోమరాజు, గ్రామ పెద్దలు, సిబ్బంది, వాలంటీర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్ తెలిపారు. మంగళవారం ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా పలుచోట్ల పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దోమలు పెరగకుండా పట్టణంలో ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మున్సిపాలిటీలో సుమారు 96 మంది పారిశుధ్య కార్మికులున్నారని, మరో 30 మంది సిబ్బందిని అదనంగా ఏర్పాటు చేసి పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ డిఎల్‌డిఒ ఎం.రాజు, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కైకలూరు : స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ఎంపిపి అడవి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ చేసి, మసీదు సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతనపల్లి, కొల్లేటికోట, ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్ : మండలంలోని గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పి.అనూష, ఎంపిడిఒ సుందరి, ప్రత్యేక అధికారి ఇమ్మానియేలు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి – జీలుగుమిల్లి

తాటిరామన్నగూడెంలో ఈనెల 19వ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో 11 నెలల చిన్నారితో పాటు, సర్వం కోల్పోయిన తాటి విజయ్, మౌనిక దంపతులకు మంగళవారం సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు, బియ్యం, దుస్తులు అందించారు. ఈ సందర్భంగా సేవా సమితి కన్వీనర్ పసుపులేటి కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబానికి సత్యసాయి సేవా సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుట్టాయగూడెం సమితి కన్వీనర్ జి.బాబు, ఏజెన్సీ ప్రాంత శ్రీసత్యసాయి సేవా సంస్థల ప్రతినిధి పి.మూర్తి, సత్యసాయి సేవా సంస్థల ఏజెన్సీ ప్రాంత సేవాదళ్ ఇన్‌ఛార్జి కె.మోహన్, జీలుగుమిల్లి సమితి కన్వీనర్ పి.కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

కోటి మరియమ్మ, భర్త: మండులు అను నా యొక్క పాస్‌పోర్ట్ పడిపోయినది. నాయొక్క **E.C.** పాస్‌పోర్ట్ నెంబర్: **X648458** గల పాస్‌పోర్ట్ తామరాడ నుండి పెనుగొండ వస్తుండగా మార్గ మధ్యంలో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

కోటి మరియమ్మ
భర్త: మండులు, డో.నెం. 2-58/10,
చర్చ్ వీధి, తామరాడ,
పెనుగొండ మండలం, ప॥గో॥జిల్లా.
సెల్: 95503 16419

దస్తావేజు పోయినది

ప॥గో॥జిల్లా, భీమవరం మండలం, కొవ్వాడ పుంత రోడ్, డో.నెం. 7-180, బైపాస్ రోడ్ గ్రామ కాపురస్తులు లేటు మహ్మద్ సుల్తాన్ షరీఫ్ గారి కుమారుడు మహ్మద్ ఆసిఫ్ పాషా అను నాకు చెందిన ది.06-04-2006 సం॥రం తేదీన భీమవరం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం.2172/2006 గా రిజిష్టరు కాబడినది. ఈ ఒరిజినల్ దస్తావేజు సంచిలో పెట్టుకొని ది.11-04-2023వ తేదీన మా ఇంటి నుండి భీమవరం 1వ పట్టణంలో గల జిరాక్సు సెంటర్ నందు జిరాక్సు తీయించు కొనుటకు వెళ్ళుచుండగా మార్గమధ్యలో సంచి పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది వారికి అందజేయవలసినదిగా కోరుచున్నాను.

మహ్మద్ ఆసిఫ్ పాషా
తండ్రి: సుల్తాన్ షరీఫ్, కొవ్వాడ పుంత.
సెల్: 98497 33477

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం. 401/2022
ఇన్ ఓ.ఎస్.నెం. 433/2022

బిట్వీన్:
రాటాల చిన్నసత్యనారాయణ ...వాది
Vs
దేవ బాలక్రిష్ణ ...ప్రతివాదులు

పై నెంబరు దావా నందు మరియు ఆర్డర్-38, రూల్-5 సివిల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం దాఖలు చేసిన పిటీషను నందు ప్రతివాది సమన్లు మరియు నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ప్రతివాదికి సమన్లు మరియు నోటీసులు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా అమలు చేయుటకు గాను ఉత్తర్వులు ఇచ్చినారు. కావున పై ప్రతివాది అయిన దేవ బాలక్రిష్ణ, తండ్రి: పోలారావు, వ్యాపారం, డో.నెం.2-36, జగన్నాధపురం, తాడేపల్లిగూడెం మండలం అను వారు **ది.12-05-2023 పై కోర్టులో ఉదయం గం॥10:30 ని॥లకు హాజరు అయ్యి ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ వారి ఆక్షేపణలు తెలియచేయగలరు.** లేని ఎడల వారి పరోక్షమున తీర్పు గావింతురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

తాడేపల్లిగూడెం, 25-4-23.
జి.కె.దుర్గాదేవి.
వాది తరపు న్యాయవాది,
తాడేపల్లిగూడెం. సెల్: 99855 92776

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 595/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...**Plaintiff**
VS
Katta Pravathi another ...**Defendant**

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) కట్టా పార్వతి, భర్త: వీరవెంకట సత్యనారాయణ, హిందువు, స్త్రీ, 50 సం॥లు, డో.నెం. 29-4-33, పాలకొల్లు.
2) కట్టా పద్మావతి, భర్త: రాఘవులు, హిందువు, స్త్రీ, 40 సం॥లు, డో.నెం. 5-93/1, అడవిపాలెం, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించినను మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.28-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

T.RAMA DEVI
Advocate, Tanuku.

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 538/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Tanuku ...**Plaintiff**
VS
Vemula Sangeetha another ...**Defendant**

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) వేముల సంగీత, భర్త: శ్రీనివాస్, హిందువు, స్త్రీ, 45 సం॥లు, డో.నెం. 22-5-8, సాయినగర్ కాలనీ, పాలకొల్లు.
2) వేముల శ్రీనివాస్, తండ్రి: భాస్కరరావు, హిందువు, పురుషుడు, 50 సం॥లు, డో.నెం. 22-5-8, సాయినగర్ కాలనీ, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించినను మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.28-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku.

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 174/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...**Plaintiff**
VS
Katta Padmavathi another ...**Defendant**

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) కట్టా పద్మావతి, భర్త: రాఘవులు, హిందువు, స్త్రీ, 40 సం॥లు, డో.నెం. 5-93/1, అడవిపాలెం, యలమంచిలి మండలం.
2) వేముల యర్రయ్య, తండ్రి: సూరన్న, హిందువు, పురుషుడు, 49 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించినను మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.28-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

T.RAMA DEVI
Advocate, Tanuku.

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 277/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...**Plaintiff**
VS
Pattisapu Rama Krishna another ...**Defendant**

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) పట్టిసపు రామకృష్ణ, తండ్రిం వెంకన్న, హిందువు, పురుషుడు, 49 సం॥లు, డో.నెం. 10-15/1బి, అడవిపాలెం, యలమంచిలి మండలం.
2) వేముల ప్రసాద్, తండ్రి: వెంకటరత్నం, హిందువు, పురుషుడు, 60 సం॥లు, డో.నెం. 10-22/1, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించినను మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.28-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku.

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 544/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Tanuku ...**Plaintiff**
VS
Pajjuri Venkatesh another ...**Defendant**

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) పజ్జూరి వెంకటేశ్, తండ్రి: రామారావు, హిందువు, పురుషుడు, 45 సం॥లు, డో.నెం.22-5-7, బంగారు చెర్వుగట్టు, పాలకొల్లు.
2) పజ్జూరి పద్మ, భర్త: వెంకటేశ్, హిందువు, స్త్రీ, 38 సం॥లు, డో.నెం.22-5-7, బంగారు చెర్వుగట్టు, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించినను మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.28-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం. 579/2021

బిట్వీన్:
వీర్ల పూర్ణిమ ...వాది/ పిటీషనరు
Vs
అడగర్ల వేంకట మురళి మోనీస్ వగైరాలు ...ప్రతివాదులు /రెస్పాండెంట్లు

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పిటీషనరు దాఖలు చేయు పేపరు పబ్లికేషన్

పై నెంబరు దావా ఓ.ఎస్.579/2021లో 3వ రెస్పాండెంటు అయిన భువనపల్లి గ్రామ కాపురస్తులు సంకు వేంకయ్య గారి కుమారుడు సంకు అమ్మిరాజు గారు శ్రీ కోర్టు వారు పై దావాలో పంపిన నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచూ, కోర్టు అమీనా గార్కి దొరకకుండా తిరుగుచున్నందున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా అమలు జరుపుటకు గాను ది.10-05-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా **ది.10-05-2023 సం॥రం తేదీన రోజు ఉదయం గం॥10:30 ని॥ల లగాయతు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియచేసుకొనగలరు.** లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

గాజుల గోపీకృష్ణ
యర్రంశెట్టి లక్ష్మిప్రసన్న రాణి
అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం.

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 355/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...**Plaintiff**
VS
Tholeti Dhamayanthi another ...**Defendant**

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) తోలేటి దమయంతి, భర్త: నాగేశ్వరరావు, హిందువు, స్త్రీ, 45 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2) వేముల సూర్య వంశీధర్, తండ్రి: చంద్రశేఖర్, హిందువు, పురుషుడు, 35 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించినను మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.28-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం. 281/2021
ఓ.ఎస్.నెం. 579/2021

బిట్వీన్:
వీర్ల పూర్ణిమ ...వాది/ పిటీషనరు
Vs
అడగర్ల వేంకట మురళి మోనీస్ వగైరాలు ...ప్రతివాదులు /రెస్పాండెంట్లు

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పిటీషనరు దాఖలు చేయు పేపరు పబ్లికేషన్

పై నెంబరు దావా ఓ.ఎస్.579/2021లో 3వ రెస్పాండెంటు అయిన భువనపల్లి గ్రామ కాపురస్తులు సంకు వేంకయ్య గారి కుమారుడు సంకు అమ్మిరాజు గారు శ్రీ కోర్టు వారు పై దావాలో పంపిన నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచూ, కోర్టు అమీనా గార్కి దొరకకుండా తిరుగుచున్నందున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా అమలు జరుపుటకు గాను ది.10-05-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా **ది.10-05-2023 సం॥రం తేదీన రోజు ఉదయం గం॥10:30 ని॥ల లగాయతు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియచేసుకొనగలరు.** లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

గాజుల గోపీకృష్ణ
యర్రంశెట్టి లక్ష్మిప్రసన్న రాణి
అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం.

In The Court Of The Special Magistrate :: Tanuku
C.C.No. 1110/2019

Between:
M/s. Syam Prasad Industries, Rep. by Muggalla Vara Prasad Babu.
...**Petitioner /Complainent**
AND
Kakaraparthi Satyanarayana, S/o. Venkateswara Rao, Male, 39 Yrs, C/o. Devarapalli Annavaram, R/o. Usulumarru (V), Peravali (M), W.G.Dist.
...**Respondent /Accused**

Notice Of Proclamation U/Sec. 82 of Cr.P.C

The complainent filed a case against you U/Sec. 138 of NI Act. In this case, You have not appeared before the Hon'ble Court till today Oversince the case was filed. later N.B.W. was issued against you and the same was also executed due to your non availebility. Due to which the Hon'ble Court passed an order of proclamation for your appearence. Upon which you are hereby directed to appear before the **Hon'ble Court on 17-05-2023 at about 10:30 A.M.** either inperson or through by an Advocate to answer the charge framed against you, failing which next step will follow.

PAMMI RAJESH ROSHAN
Tanuku, 21-4-23.
Advocate for the Complainant.
Cell: 91827 53434

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 361/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...**Plaintiff**
VS
Pajjuri Rambabu another ...**Defendant**

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) పజ్జూరి రాంబాబు, తండ్రి: కోటేశ్వర, హిందువు, పురుషుడు, కంతేరు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం.
2) పజ్జూరి రమేష్, తండ్రి: మల్లేశ్వరరావు, హిందువు, పురుషుడు, బి.సి.ట్యాంకు వీధి, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించినను మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.28-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku.